RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 118 | మే 25 ఆదివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 118 | May 25 Sunday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


హరీష్ రావువి పగటి కలలు 2

# పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరుగుతాయ్

## బీపీసీఎల్ మాజీ డైరెక్టర్ రాజ్ కుమార్ సంచలన అంచనా




**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
గ్లోబల్ మార్కెట్‌లో నెలకొన్న అస్థిరత కారణంగా దేశీయంగా ఇంధన ధరలు మరింత ప్రియమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయంగా ఇంధన సరఫరాలో అనిశ్చితి ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ మాజీ డైరెక్టర్ రాజ్ కుమార్ దూబే సంచలన అంచనా వేశారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు, సరఫరా గొలుసులో అడ్డంకులు చమురు మార్కెట్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. తమ అంచనాల ప్రకారం అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన ధరలు ఇప్పటికే 20శాతం నుండి 50శాతం వరకు పెరిగే అవకాశం ఉందని భావించామని, ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే ఈ ధరల పెరుగుదల ఒరవడి మున్ముందు కూడా ఇలాగే కొనసాగేలా కనిపిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఇంధన సంక్షోభం మరియు పెరుగుతున్న అంతర్జాతీయ ధరల నుండి దేశాన్ని

➤ మిగతా 2వ పేజిలో..

### జూన్ 2 ఇందిరమ్మ

# ఉచిత బీమా

## తెలంగాణ డిప్యూటీ సీఎం వెల్లడి



**హైదరాబాద్ జనసంఘర్షణ**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త ఆర్థిక భరోసాను ప్రకటించింది. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారికంగా ప్రకటించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఒక కొండంత అండను అందించాలనేదే ప్రభుత్వ ప్రధాన సంకల్పం. ఏ కుటుంబంలోనైనా సంపాదించే యజమాని అకాల మరణం చెందితే, ఆ ఇల్లు రోడ్డున పడకుండా మరియు ఆ కుటుంబ సభ్యులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోకుండా కాపాడటంలో ఈ బీమా పథకం అత్యంత కీలకమైన పాత్ర పోషించనుంది. ఈ సంక్షేమ పథకం యొక్క ప్రధాన ప్రత్యేకత ఏమిటంటే, ఎలాంటి కులమతాల బేధం లేకుండా, పేద, ధనిక అనే

# యురేనియం అప్పగిస్తాం

## ఇరాన్ అంగీకరించినట్లు అంతర్జాతీయ మీడియాలో వెల్లడి



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
అంతర్జాతీయ రాజకీయాలలో ఎంతో కాలంగా నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ దేశాల మధ్య అణు ఒప్పందం దాదాపు ఖరారైనట్లు నివేదికలు వెలువడుతున్నాయి. ఇరాన్‌తో దౌత్యపరమైన డీల్ ముగింపు దశకు చేరుకుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ప్రకటించిన నేపథ్యంలో, ఈ ఒప్పందంలో భాగంగా ఇరాన్ తన వద్ద ఉన్న సుసంపన్న యురేనియంను అప్పగించడానికి సూత్రప్రాయంగా అంగీకరించిందని అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ఇరు దేశాల మధ్య దశాబ్దాలుగా ఉన్న ఉద్రిక్తతలను తగ్గించే దిశగా ఇదొక చారిత్రాత్మక ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ 'న్యూయార్క్ టైమ్స్' ప్రచురించిన కథనం ప్రకారం, ఇరాన్ తన అణు కార్యక్రమాలను పరిమితం చేస్తూ తన వద్ద నిల్వ ఉన్న కీలకమైన యురేనియంను వదులుకోవడానికి సమ్మతించింది. అయితే, ఈ ఒప్పందంలో ఇంకా కొన్ని సాంకేతికపరమైన అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఇరాన్ అప్పగించే ఈ యురేనియంను ఏ దేశానికి తరలించాలి? లేదా అంతర్జాతీయ నిపుణుల సమక్షంలో ఇరాన్ భూభాగంలోనే దానిని పూర్తిగా తటస్థీకరించాలా అనే కీలక అంశాలపై ఇరు దేశాల ప్రతినిధుల మధ్య ప్రస్తుతం తీవ్రమైన చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.

**ఇరాన్ అణు ఒప్పందంపై ప్రపంచ దేశాలలో మారుమోగుతున్న చర్చ!**
అమెరికా మరియు అంతర్జాతీయ నివేదికలు ఈ డీల్‌పై భారీగా వార్తలను ప్రసారం చేస్తున్నప్పటికీ, ఇరాన్ ప్రభుత్వం మాత్రం

➤ మిగతా 2వ పేజిలో..

### రాజమండ్రి బ్లీచింగ్ గోడౌన్‌లో

# ఘోర అగ్ని ప్రమాదం



**రాజమండ్రి జనసంఘర్షణ**
రాజమండ్రిలోని మున్సిపాలిటీకి చెందిన బ్లీచింగ్ గోడౌన్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ ప్రమాదంలో సుమారు 500 బస్తాల బ్లీచింగ్ పౌడర్ పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. భారీగా మంటలు వ్యాపించడంతో గోడౌన్‌లో ఉన్న నిల్వలు బూడిదయ్యాయి. నగరంలోని వివిధ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల కోసం ఈ గోడౌన్ నుంచే బ్లీచింగ్ సరఫరా చేస్తారు. ఈ నిల్వలు కాలిపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రభావం చూపే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

➤ మిగతా 2వ పేజిలో..

### నీటిలో మునిగి ఒకు కుటుంబానికి

# చెందిన 8 మంది మృతి



**బెంగుళూరు జనసంఘర్షణ**
కర్ణాటకలోని ఉత్తర కన్నడ జిల్లా భట్కల ప్రాంతంలో తీవ్ర విషాదం అలముకుంది. భట్కల సమీపంలోని తత్తెహక్కలు నదిలో వేట కోసం వెళ్లిన ఒకే కుటుంబానికి చెందిన పదకొండు మంది నీటిలో గల్లంతయ్యారు. గాలింపు చేపట్టిన సహాయక బృందాలు ఇప్పటివరకు ఎనిమిది మంది మృతదేహాలను వెలికితీశారు. మృతులందరూ భట్కల తాలూకా సిరాలి

➤ మిగతా 2వ పేజిలో..

# పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరుగుతాయ్

**మొదటిపేజీ తరువాయి..**
గట్టెక్కించడానికి కేంద్ర ప్రభుత్వం ముందు కేవలం మూడు మార్గాలు (ఆప్షన్లు) మాత్రమే ఉన్నాయని రాజ్ కుమార్ దూబే విశ్లేషించారు. మొదటిది.. అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా దేశీయంగా పెట్రోల్, డీజిల్ రేట్లను నేరుగా పెంచేయడం. రెండవది.. సామాన్యులపై భారం పడకుండా ఉండాలంటే, చమురు మార్కెటింగ్ కంపెనీలే (ూజూ, ×ూజూ, దీూజూ) ఆ నష్టాలను పూర్తిగా భరించడం. ఇక మూడవది.. కంపెనీల ఆర్థిక లోటును పూడ్చడానికి మరియు ప్రజలపై భారం పడకుండా చూడటానికి ప్రభుత్వమే తన సొంత ఖజానా నుండి నిధులను (సబ్సిడీలను) కేటాయించడం. ఈ మూడు మార్గాలలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందనే దానిపైనే దేశంలో ఇంధన ధరల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## జూన్ 2 ఇందిరమ్మ ఉచిత బీమా

**మొదటిపేజీ తరువాయి..** తారతమ్యాలు అస్సలు లేకుండా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరినీ ఇందులో భాగస్వామ్యం చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఉచిత బీమా రక్షణ కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ భారీ కార్యాచరణను సిద్ధం చేసింది. ఈ పథకానికి సంబంధించిన పూర్తి ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తూ, కష్టమర్లపై ఎలాంటి పైసా భారం పడకుండా ఉచితంగా ఈ సేవలను అందిస్తోంది. విపత్కర పరిస్థితుల్లో పేద కుటుంబాలకు ఈ 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం కొండంత ధైర్యాన్ని ఇస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## రాజమండ్రి బ్లీచింగ్ గోడౌన్‌లో ఘోర అగ్ని ప్రమాదం


**మొదటిపేజీ తరువాయి..** ప్రస్తుతం మంటలను నియంత్రించే ప్రక్రియ కొనసాగుతోంది. చుట్టుపక్కల ప్రాంతాలకు మంటలు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు ప్రమాదానికి గల కారణాలను పరిశీలిస్తున్నారు. నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక అధికారులు సూచించారు.

## యురేనియం అప్పగిస్తాం

**మొదటిపేజీ తరువాయి..** ఈ వ్యవహారంపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. యురేనియం తరలింపు మరియు ఆంక్షల ఎత్తివేతపై పూర్తిస్థాయి స్పష్టత వచ్చిన తర్వాతే ఇరాన్ తన అధికారిక స్పందనను తెలియజేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకవేళ ఈ డీల్ గనుక అధికారికంగా సఫలమైతే, మధ్యప్రాచ్యంలో (వీఱుసశ్రీవ జుఞర్) శాంతిస్థాపనకు మరియు ప్రపంచ దేశాల ఆర్థిక భద్రతకు ఇదొక కీలక పరిణామం కానుంది.

# రామకోటి రామరాజు ఆధ్యాత్మిక సేవలు అమోఘం

- రామయ్య తలంబ్రాలు అందుకున్న దేవదాసు నీరజ దంపతులు
- అందజేసి ఆశీర్వదించిన రామకోటి రామరాజు
- రామయ్య కళ్యానానికి గోటి తలంబ్రాలు అందించిన ఘనత వీరిది
- పద్మశాలి సంఘం అధ్యక్షులు బొలిబోత్తుల దేవదాసు సేవలు అమోఘం



గజ్వేల్ మే 24 :
భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలను, కల్యాణ శేష వస్త్రాలను ఆదివారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షులు బొలిబోత్తుల దేవదాసు నీరజ దంపతులకు అందజేసి తలంబ్రాల విశిష్టత, వాటి పవిత్రత తెలియజేసి ఆశీర్వదించారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచల రామయ్య కళ్యానానికి ఈ దంపతులిద్దరు గోటితో వడ్లు ఒలిచి అందించి రామభక్తిని చాటుకున్నారన్నారని తెలిపారు. వీరిభక్తి అమోఘం అని కొనియాడి ముత్యాల తలంబ్రాలు అందించామన్నారు. పద్మశాలి సంఘానికి చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. ధార్మిక కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించడంలో ముందుండే మహావ్యక్తి అని వారి సేవలను కొనియాడారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు బోలిబోత్తుల దేవదాసు మాట్లాడుతూ భద్రాచల రామయ్య తలంబ్రాలు సాక్షాత్తు మా ఇంటికి రావడం మా అదృష్టం అన్నారు. రామకోటి రామరాజు ఆధ్యాత్మిక సేవలు అమోఘం అన్నారు.



## నీటిలో మునిగి ఒకు కుటుంబానికి చెందిన 8 మంది మృతి

గ్రామానికి చెందిన వారిగా అధికారులు గుర్తించారు.సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృత్యువాత పడిన కుటుంబ సభ్యుల కోసం గాలింపు ముమ్మరంగా సాగుతోంది. మిగిలిన వారి ఆచూకీ కోసం గజ ఈతగాళ్లు, సహాయక బృందాలు నదిలో విస్తృత శోధన చేస్తున్నారు. నదిలో నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో సహాయక చర్యలకు కొంత ఆటంకం కలుగుతోంది. సిరాలి గ్రామానికి చెందిన ఒకే కుటుంబం ఇలా అకస్మాత్తుగా నదిలో ప్రాణాలు కోల్పోవడంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలతో గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. బాధితులకు తగిన సహాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తీరుపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## జాతీయ రహదారిపై ఆర్టీసి బస్సు, కారు ఢీ

**ఒక మహిళ మృతి..పలువురికి గాయాలు**

**అంబేద్కర్ కోనసీమ, మే24 :** ముమ్మిడివరం మండలం అనాతవరం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. 216వ జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు, కారు ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా.. మరో ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి. రాజోలు నుంచి విశాఖపట్నానికి ఆర్టీసీ బస్సు వెళ్తోంది. కాకినాడ నుంచి మామిడికుదురుకు కారు ప్రయాణిస్తోంది. రెండు వాహనాలు అనాతవరం దగ్గరికి రాగానే ప్రమాదవశాత్తూ ఢీకొన్నాయి. దీంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు, ఇతర వాహనదారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. అలాగే ముమ్మిడివరం పోలీసులకు సమాచారం అందించారు.

## హరీష్ రావువి పగటి కలలు

**అధికారంలోకి రావడం కల్ల**

**ఫ్యూచటర్ సిటీపై బాధ్యాతారాహిత్య ప్రకటన**

**అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా బిఆర్ఎస్**

**మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, మే24 :** ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయమని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా? వద్దా? ఆయన చెప్పాలన్నారు. 'ఇలా చేస్తే పెట్టుబడులు రావు. పక్క రాష్ట్రాలకు వెళ్తాయి. ఫ్యూచర్ సిటీలో కాలుష్యకారక పరిశ్రమలు ఉండవు. దాన్ని రద్దు చేస్తామనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు యత్నిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటిరోజు నుంచే బీఆర్ఎస్ నేతలు విమర్శలే ప్రధాన అంశంగా ముందు కెళ్తున్నారని తెలిపారు. జంట నగరాలకు సంబంధించిన మెట్రోను విస్తరించాలనుకుంటే అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు చీప్ పాలిటిక్స్.. బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు. వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని.. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే పెట్టుబడిదారులు భయపడరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ తెచ్చిన మెట్రోనే ముందుకు సాగిందని మంత్రి తెలిపారు. తాము ఎన్ని కిలోమీటర్లు తెచ్చామో అన్ని కిలోమీటర్లు మాత్రమే మెట్రో వచ్చిందని చెప్పారు. మెట్రోను విస్తరిద్దామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పెరిగిన జనాభాకి అనుగుణంగా మెట్రో విస్తరించకూడదా అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తామని మాజీ మంత్రి హరీశ్ రావు పగటి కలలు కంటున్నారని విమర్శించారు. అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని.. అయినా ఆ పార్టీ నేతల బుద్ధి మారడం లేదని వ్యాఖ్యానించారు. నగరాన్ని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇతర నగరాల అభివృద్ధిపై అధ్యయనం చేశామన్నారు. రాబోయే తరాలకు ఉపయోగపడే కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. ఓటమితో ఎదురైన నిరాశ నుంచి ఇప్పటికీ బయటకి రాలేకపోతున్నారన్నారు. బుల్లెట్ ట్రైన్ తెస్తామంటే.. ఎందుకని బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా అని అన్నారు.

# రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్‌పై గార్ల క్యాడర్ కన్ను

- **స్థానిక లొసుగులపై అధిష్టానానికి ఫిర్యాదుల అస్త్రం**
- **కష్టకాలంలో జెండా మోస్తే గుర్తింపు లేదా? గార్ల కాంగ్రెస్ 'ఆత్మాభిమాన' హైదరాబాద్ పయనం**
- **సీఎం రేవంత్ దర్బార్‌కు గార్ల కాంగ్రెస్: సొంత పార్టీలోనే వివక్షపై 'సమరశంఖం'**

ఇల్లందు మే 24 (జన సంఘర్షణ)
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల అనంతరం హైదరాబాద్ వేదికగా ఒక కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకోబోతోంది. ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, క్షేత్రస్థాయి కార్యకర్తలు అంతా కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలవాలని నిర్ణయించారు. జూన్ 2 తర్వాత సీఎం అపాయింట్‌మెంట్ తీసుకుని, మండలంలో పార్టీ పరిస్థితిని, కార్యకర్తల ఆవేదనను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు పిలుపునిచ్చారు.



**కార్యకర్తల ఆవేదన.. అధినేత చెంతకు:**
గడిచిన రెండున్నర సంవత్సరాలుగా, పార్టీ తీవ్ర క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటి నుంచి జెండా మోసిన నికార్సైన కార్యకర్తల సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఇంకా పాత గాయాలు మానలేదని, కష్టకాలంలో నిలబడ్డ తమకు తగిన గుర్తింపు దక్కడం లేదనే అసంతృప్తి కార్యకర్తల్లో గూడుకట్టుకుంది. ఈ నేపథ్యంలోనే, సీఎం రేవంత్ రెడ్డిని కలిసి తమ గోడును విన్నవించుకోవడానికి మండల నాయకత్వం సిద్ధమైంది.


**పథకాల అమలులో వివక్షపై 'సమరశంఖం':**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి వెళున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అర్హులకు ఫలాలు అందేలా చూడటంలో స్థానికంగా కొంత వివక్ష జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ పక్షపాత వైఖరి వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే ప్రమాదం ఉందని భావిస్తున్న గార్ల కాంగ్రెస్ శ్రేణులు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ లోపాలను, కొందరి పట్టువిడుపుల తీరును సీఎం దృష్టికి తీసుకెళ్లి సరిదిద్దాలని కోరనున్నారు.

**రాజకీయ వలసల వేళ.. 'నికార్సైన' క్యాడర్‌కు అన్యాయం?**
రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణలు, చేరికల నేపథ్యంలో.. పార్టీని నమ్ముకున్న పాత కాంగ్రెస్ వలస పక్షుల నీడలో నలిగిపోతోందనే ఆందోళన స్థానిక క్యాడర్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. పదవులు, ప్రాధాన్యతల విషయంలో అసలైన కాంగ్రెస్ వాదులకు అన్యాయం జరుగుతోందన్న టాక్ నడుస్తోంది. ఈ క్రమంలోనే, "పార్టీలో, ప్రభుత్వంలో నికార్సైన కార్యకర్తలకు న్యాయం జరగాలి" అని ధనియాకుల రామారావు గళమెత్తడం.. స్థానిక రాజకీయాల్లో అధికార పక్షంలోని అంతర్గత అసంతృప్తిని, అధికార సమతుల్యత లోపాన్ని ఎత్తిచూపుతోంది.

**కదిలిరావాలని పిలుపు.. తేదీ ఖరారే తరువాయి:**
పార్టీ బలోపేతం కోసం, జెండాను నమ్ముకున్న ప్రతీ ఒక్కరి భవిష్యత్తు కోసం ఈ పర్యటనలో అందరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని మండల కాంగ్రెస్ పిలుపునిచ్చింది. సీఎం అపాయింట్‌మెంట్ తేదీ, సమయం ఖరారైన వెంటనే హైదరాబాద్ పయనానికి రూట్ మ్యాప్ సిద్ధం చేయనున్నారు. ప్రభుత్వ పథకాల అమలుపై స్థానిక యంత్రాంగం వైఫల్యాలను ఎండగడుతూనే, తమ స్వంత ప్రభుత్వ పెద్దల వద్దే హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి రావడం ఇప్పుడు ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# సుడా చైర్మన్‌గా దుర్గాప్రసాద్: ఇల్లందు చైర్‌పర్సన్ శుభాకాంక్షలు

ఇల్లందు మే 24 (జన సంఘర్షణ)
ఖమ్మం నగర అభివృద్ధిని పరుగులు పెట్టించడమే ధ్యేయంగా ఏర్పడిన సుడా (స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పువ్వల్ల దుర్గాప్రసాద్‌కు అభినందనల వెల్లువ కొనసాగుతోంది. ఇందులో భాగంగానే ఆదివారం ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ఆమె భర్త దొడ్డ డానియల్‌తో కలిసి నూతన చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక నేతలతో కలిసి ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దుర్గాప్రసాద్ నాయకత్వంలో ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి జిల్లా పరిధులు, రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం కావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. అయితే, కేవలం అభినందనలకే పరిమితం కాకుండా, వెనుకబడిన ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని నిధుల కొరత, అభివృద్ధి పనులపై కూడా సుడా నూతన చైర్మన్ ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక నేతలు కోరుకుంటున్నారు. వాస్తవానికి, సుడా పరిధి విస్తరిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో నిధుల విడుదల జరగకపోవడం, గతంలో చేపట్టిన కొన్ని కీలక ప్రాజెక్టులు నత్తనడకన సాగడంపై ప్రజల్లో కొంత అసంతృప్తి ఉంది. కేవలం పట్టణాల కేంద్రీకృతంగానే కాకుండా, శివారు ప్రాంతాల అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ నేపథ్యంలో, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న దుర్గాప్రసాద్ బాధ్యతలు చేపట్టడం ఒక సానుకూల పరిణామమే అయినప్పటికీ, నిధుల సమీకరణే ఆయన ముందున్న అసలైన సవాల్ అని చెప్పక తప్పదు. మరోవైపు, ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ అధికారిక పనుల్లో చురుగ్గా ఉంటున్నప్పటికీ, పాలనలో ఆమె భర్త దొడ్డ డానియల్ జోక్యంపై స్థానికంగా అప్పుడప్పుడు విమర్శలు వినిపిస్తూనే ఉంటాయి. అయినప్పటికీ, నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం, ఉన్నతాధికారులను, నూతన చైర్మన్లను కలిసి సమన్వయం చేసుకోవడంలో ఈ



జంట చూపుతున్న చొరవను మాత్రం అభినందించాల్సిందే. ఏదేమైనా, నూతన చైర్మన్ దుర్గాప్రసాద్ నాయకత్వంలోనైనా కాగితాలకే పరిమితమైన మాస్టర్ ప్లాన్‌లు క్షేత్రస్థాయిలోకి వస్తాయా? లేదా అనేది కాలమే సమాధానం చెప్పాలి. కనీసం ఇప్పటికైనా రాజకీయ సమీకరణాలను పక్కన పెట్టి, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని నిజమైన అభివృద్ధి పథంలో నడిపించాలని ఉమ్మడి జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

# తల సేమియా చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం

- **146 యూనిట్ల రక్త సేకరణ, రక్తదానానికి కదిలిన కామారెడ్డి యువత**
- **హెల్మెట్లను అందజేసి అభినందించిన పట్టణ సీఐ నరహరి**

కామారెడ్డి:మే 24 ( జన సంఘర్షణ)
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆదిత్య హాస్పిటల్ సహకారంతో, కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆదిత్య హాస్పిటల్ నిర్వాహకులు చిలువేరి మారుతి లు పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇచ్చిన కామారెడ్డి పట్టణ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరహరి మాట్లాడుతూ.. చిన్న పిల్లల ప్రాణాలను కాపాడడం కోసం ఆదిత్య హాస్పిటల్ నిర్వాహకులు చిలువేరి మారుతి, డాక్టర్ అజయ్ పేరాల,డాక్టర్ ఎన్ బాలు మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని,రక్తదానం చేసిన రక్త దాతలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఖర్చు వెనకడుగు వేయకుండా హెల్మెట్లను అందజేయడం సామాజిక బాధ్యత కు నిదర్శనమని అన్నారు. యువత రక్త దానం చేయడానికి ముందుకు రావాలని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాలి. సమాజ హితం కోసము ముందుకు కదలాలని అన్నారు. రక్తదానం చేసిన రక్త దాతలకు ప్రశంసా పత్రాలను





హెల్మెట్లను బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ నీల బాలు, చిలువేరి మారుతి, డాక్టర్ అజయ్ పేరాల, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ అహ్మద్, జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకటేష్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చిలువేరి శ్రీదేవి, కోశాధికారి రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ సభ్యులు డాక్టర్ జైపాల్ రెడ్డి ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్, అనంతుల అఖిల్, మందుల రామచంద్రం, బట్టు బరద్వాజ్, వంశీ, తల సేమియా బ్లడ్ బ్యాంక్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# యువకులకు క్రికెట్ కిట్ల పంపిణీ కోనేరు చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

రుద్రూర్: మే 24( జన సంఘర్షణ )
నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. యువకులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెరగడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని కటిక రామరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ప్రశాంత్ గౌడ్, కటిక రామరాజు, ఆల పాటి హరికృష్ణ, రాజా వరప్రసాద్, దావోజీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా సన్మానాలు

రుద్రూర్: మే 24( జన సంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో రైడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమంలో భాగంగా పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ విద్యార్థులకు మెమొంటోలు అందజేసి శాల్వలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మరింత కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండలం విద్యాధికారి కట్ట శ్రీనివాస్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రైడ్స్ కర్రోళ్ల కృష్ణ ప్రసాద్, కార్యదర్శి పార్వతి శేఖర్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సీఈఐఆర్ పోర్టల్‌తో ఆరు సెల్ ఫోన్లు రికవరీ

- **ఎస్సై సాయన్న తనతోపాటు పోలీసు బృందం అందజేశారు**

రుద్రూర్: మే 24( జన సంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రం రుద్రూర్ పోలీస్ స్టేషన్ నందు గత కొద్ది రోజుల కింద పోగొట్టుకున్న మొబైల్స్ బాధితులు పోగొట్టుకున్న ఆరు సెల్ ఫోన్లను రికవరీ చేసి శనివారం బాధితులకు అప్పగించినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. సెల్ ఫోన్లు పోయిన బాధితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఎస్సై మాట్లాడుతూ.. ఎవరైనా సెల్ ఫోన్లు పోగొట్టుకుంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు.



# కూనిపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి పండగ ఘనంగా జరుపుకుంటున్న గ్రామ ప్రజలు

కూనిపూర్ : మే 24 ( జన సంఘర్షణ)
నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రం ఈరోజు వర్ని మండల్ కూనీపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి పండగ గ్రామ ప్రజలందరూ కలిసి ఘనంగా ప్రతి సంవత్సరం పెద్దమ్మతల్లి పండగ కూనీపూర్ ప్రతి సంవత్సరము ఐదో నెల మాసంలో పెద్దమ్మ తల్లి పండగ గ్రామ ప్రజలు ఘనంగా నిర్ణయిస్తారని. పెద్దమ్మ తల్లి ప్రత్యేక పూజలు కూనీపూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం గ్రామంలో జరుపుకోవడం జరిగింది. గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు తెలిపారు.



# ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యమకారుడు చిర్ర రవీందర్ యాదవ్



హైదరాబాద్, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, మే 24 (జన సంఘర్షణ):
శేరిలింగంపల్లి నియోజకవర్గం మెంబర్షిప్ ఇంచార్జిగా నియమితులైన శంబిపూర్ రాజును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా ఉద్యమకారుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో నిర్వహించి, ప్రతి డివిజన్‌లో బి ఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో కలిసి పనిచేయాలని చర్చించారు. ఉద్యమ కాలం నుండి పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు సముచిత గుర్తింపు రావాలని, పార్టీ బలోపేతంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బి ఆర్ ఎస్ పార్టీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ సిద్ధాంతాలను మరింత బలంగా ప్రజలకు చేరవేయాలని అభిప్రాయపడ్డారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, కార్యకర్తల భాగస్వామ్యం వంటి పలు అంశాలపై సానుకూలంగా చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్‌తో పాటు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు మిద్దెల మల్లారెడ్డి, గణేష్ రెడ్డి, బాబూమోహన్, మల్లేష్, యువ నాయకులు మాజిద్, సంతోష్, జువేద్ తదితరులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం — తెలుగు దినపత్రిక
సోమవారం
25 మే 2026

# కూకట్పల్లిలో మే 27న మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన

- **ఏర్పాట్లను పరిశీలించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు,కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్.**

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 24 (జన సంఘర్షణ):

మే నెల 27 మంగళవారం రోజు ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పర్యటన కూకట్పల్లి నియోజకవర్గంలో జరగనుంది. ఈ సందర్భంగా మంత్రి రాకను పురస్కరించుకొని చేయాల్సిన ఏర్పాట్లపై టీపీసీసీ ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ఏర్పాట్లను ఆదివారం రోజు పర్యవేక్షించారు. కైతలాపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఫతేనగర్ పరిధిలోని అమృత్ నగర్ తండాల్లో నివసిస్తున్న 62 మంది నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేటాయించడం జరిగింది. ఈ ఇండ్లకు సంబంధించిన పత్రాలను అధికారికంగా మంత్రి చేతుల మీదుగా ఆరోజు అందజేయడం జరుగుతుంది. దీంతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు రమేష్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిసరాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు .మంత్రి రాక సందర్భంగా ఆయన్ను ఘనంగా రిసీవ్ చేసుకోవాలని ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద స్టేజి ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రమేష్ పేర్కొన్నారు. దీనికోసం శ్రీ హేమ దుర్గా భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నాయకులు డివిజన్, బ్లాక్ అధ్యక్షులతో కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు.




# బొద్దింకల రథచక్రాల్

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 24 (జన సంఘర్షణ):



వస్తున్నాయ్ వస్తున్నాయ్ బొద్దింకల రథచక్రాల్
యేళ్ళకేండ్లుగా పేరుకుపోయిన అవినీతి అంతానికి
నల్లదనం, నిరుద్యోగం
నల్లకోటు నీతిబాహ్యం
పచ్చరాతల శకునిగాళ్ళ రాజకీయ కార్పోరేట్ల
చెదపట్టిన చెరలనుండి స్వేచ్చను ప్రకటించే
కాక్రోచ్ లు సంఘటితమై
వస్తున్నాయ్.. వస్తున్నాయ్.
మనువాదం అసమానం
మనిషిమనుగడపై
మాంసపు ఖేదం
దరిద్ర దరిత్రి దావానంలా
నిత్యం రగిలే కాష్టంనార్పగ
వస్తున్నాయ్ వస్తున్నాయ్
కాక్రోచ్ రక్షక రథచక్రాల్ వస్తున్నాయ్ వస్తున్నాయ్...
పదండి ముందుకు పదండి దన్నుగ
ప్రగతి పథానికి మార్గంచూపే
కాక్రోచ్ దండులో
కధం తొక్కుతూ కార్పోరేటుల
కుటిలత కూల్చే
కార్యదీక్షలో కరములు కలుపుతూ..

**– కొండూరి. కోటిబాబు, హైకోర్టు అడ్వకేట్ ఎస్ పిటియు, హైదరాబాద్.**

# కొత్తగూడెంలో క్రీడా సందడి: ఉత్సాహంగా జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీల ప్రారంభం

కొత్తగూడెం మే 24 (జన సంఘర్షణ)

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు లాంఛనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక హనుమాన్ బస్తీలోని బ్యాడ్మింటన్ క్లబ్ వేదికగా, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ క్రీడా సంబరానికి తెరలేచింది. స్థానిక క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసి, వారిని మరింత ఉన్నత స్థాయికి ప్రోత్సహించేందుకు ఈ టోర్నీ ఒక చక్కటి వేదికగా నిలవనుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ముఖ్య అతిథిగా విచ్చేశారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆయన కోర్టులోకి అడుగుపెట్టి, ఉత్సాహభరిత వాతావరణంలో టాస్ వేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. బ్యాడ్మింటన్ వంటి ఆటలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా, ఆటగాళ్లలో సమయస్ఫూర్తిని, వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని వివరించారు. ప్రస్తుత రోజుల్లో అవుట్‌డోర్ గేమ్స్‌తో పాటే ఇండోర్ గేమ్స్‌కు కూడా సమాన ప్రాధాన్యత దక్కాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థానికంగా క్రీడలను ప్రోత్సహించే దిశగా అసోసియేషన్ చేస్తున్న ఈ కృషి నిజంగా అభినందనీయం. అయితే, మన యువతలో ప్రతిభ పుష్కలంగా ఉన్నప్పటికీ, ఇండోర్ స్టేడియాల నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పనలో వ్యవస్థాపరంగా ఇంకా మెరుగైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం టోర్నమెంట్ల సమయాల్లోనే హడావుడి చేయకుండా, ఏడాదంతా క్రీడాకారులకు నిరంతర ప్రోత్సాహం, మెరుగైన కోచింగ్ సదుపాయాలు అందిస్తే జాతీయ స్థాయిలో మన క్రీడాకారులు సత్తా చాటే అవకాశం ఉంటుంది. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం ఈ దిశగా మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఆటలనేవి ఎప్పుడూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా అందరినీ ఏకతాటిపైకి తెస్తాయనడానికి ఈ కార్యక్రమమే నిదర్శనం. ఈ వేదికపై క్రీడా సంఘాల ప్రతినిధులతో పాటు వివిధ సామాజిక వర్గాలకు, పార్టీలకు చెందిన నాయకులు ఒకేచోట చేరి క్రీడాకారులను ఉత్సాహపరచడం శుభపరిణామం. నేటి యువతను చెడు వ్యసనాల వైపు మళ్లకుండా, వారి దృష్టిని క్రీడల వైపు ఆకర్షితులను చేయడానికి ఇలాంటి పోటీలు నిరంతరం కొనసాగాలి. ఈ క్రీడా పండుగను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు రవి కుమార్, ట్రెజరర్ కె. రమేష్, ప్రోగ్రామ్ చైర్మన్ గోనేల నాని, కమిటీ సభ్యులు రాజ్ కుమార్ తదితరులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు కరీంపాషా, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్ యాదవ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ఆటతీరుతో ఆకట్టుకున్నారు.





# ఎల్లమ్మబండలో హిందూ సమ్మేళనానికి మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌కి ఆహ్వానం

హైదరాబాద్, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, మే 24 (జన సంఘర్షణ):



శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జన్మభూమి కాలనీలో మే 25 సోమవారం రోజు జరగబోయే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి హాజరు కావలసిందిగా ఆహ్వానం తెలుపుతూ హిందూ సమ్మేళనం సమితి ఎల్లమ్మబండ వారు మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌ని కలిసి కరపత్రం అందజేయడం జరిగింది. ఇట్టి హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కార్పొరేటర్ కోరడం జరిగింది. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు శ్రీధర్ పంతులు, ఉపాధ్యక్షులు నాగభూషణం, రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, కార్యదర్శులు కే.యాదగిరి, అరుణ్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్‌లో కరెంట్ లో వెల్టేజ్ సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపిన భేరి రామచందర్ యాదవ్

హైదరాబాద్, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, మే 24 (జన సంఘర్షణ) :

నేతాజీ నగర్ కాలనీలో కాలనీ అభివృద్ధిలో భాగంగా కాలనీలో ప్రజలు లో వోల్టేజ్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న సందర్భంలో కాలనీ అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ విద్యుత్ శాఖ అధికారులను కలిసి సమస్యను వినతిపత్రం ద్వారా తెలిపారు. అధికారులు వెంటనే స్పందిస్తూ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. నేతాజీ నగర్ కాలనీలో కరెంట్ లో వోల్టేజ్ సమస్యల పరిష్కారానికై విద్యుత్ విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం ద్వారా విన్నవించడం జరిగింది. విద్యుత్ శాఖ అధికారులు స్పందిస్తూ నేతాజీ నగర్ కాలనీలో కొత్త ట్రాన్స్ఫారం, పాత ట్రాన్స్ఫారాలకు మరమ్మత్తులు చేసి సమస్యను పరిష్కరించడం జరిగింది. నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలియజేసిన కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, సాయిబాబా ఆలయం ప్రధాన అర్చకులు జోషి రాఘవేంద్ర శర్మ, వెంకటేష్ మేస్త్రి, ఎండి ఇక్బాల్, మనోజ్ ముదిరాజ్. అనంతరం విద్యుత్ శాఖ ఏఈ వెంకట్ నారాయణరెడ్డి, కరెంట్ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరాజు, లైన్మెన్ చరణ్ సింగ్ నాయక్, లైన్మెన్ రమేష్, లైన్మెన్ రవి నాయక్, నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి నూతన ట్రాన్స్ఫారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# నూతన "శుభమ్ గ్రాండ్ బ్యాంకెట్ హాల్" వ్యాపార ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు: ప్రేమ కుమార్

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 24 (జన సంఘర్షణ):



శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్ రోడ్ వద్ద ఆదివారం రోజు నూతనంగా ప్రారంభమైన శుభమ్ గ్రాండ్ బ్యాంకెట్ హాల్" మరియు శుభమ్ గ్రాండ్ టేక్ ఏవే అండ్ కేటరింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డా. యాళ్ళ వరప్రసాద్, ఎం. వెంకటేశ్వరరావు ఆహ్వానం మేరకు బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, అఖిల భారత చిరంజీవి యువత రవణం స్వామి నాయుడు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ప్రజలకు ఒకేచోట ఆతిథ్యం, విందు, వినోదం, వేడుకల కోసం ఉత్తమమైన సౌకర్యాలు అందించాలనే సంకల్పంతో ఈ వ్యాపారాలను ప్రారంభించడం చాలా అభినందనీయం. యువ పారిశ్రామికవేత్తలు కొత్త ఆలోచనలతో ముందుకు రావడం సమాజానికి, స్థానిక ఆర్థికాభివృద్ధికి ఎంతో ఉపయోగకరం. ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ ఈ సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. ఎప్పటిలాగే మా ఆశీస్సులు, ప్రోత్సాహం మరియు సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, పోలెబోయిన గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నందిపేట్‌లో హృదయ విదారక ఘటన

నందిపేట్/మే24/(జనసంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రంలో అమానుష, ఘటన చోటు చేసుకుంది. అప్పుడే పుట్టిన ఆడ శిశువును పిల్లను గుర్తుతెలియని వ్యక్తులు చెట్ల పొదల్లో వదిలేసి వెళ్లారు. శిశువు ఏడుపు విని ఓ యువకుడు వెంటనే పసి పాపను సమీపంలోకి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించాడు. వైద్యులు చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించడంతో ఆ పసిపాప మృతి చెందింది. ఈ ఘటన స్థానిక విషాదనికి నిలిపింది, నిన్న బాన్సువాడలో కనిపించిన దృశ్యం ఈరోజు నిజామబాద్ జిల్లాలో చోటుచేసుకుంది రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. పసికందుల విషయం తెలిసే ఇలా ఉన్నాయి అధికారులు వీటిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నాను.

# వ్యభిచార గృహంపై చీతాఫోర్స్ మెరుపు దాడి

నిజామబాద్/మే 24/(జన సంఘర్షణ)



నిజామబాద్ నగరంలోని నాల్గవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచార గృహంపై చీతాఫోర్స్ మెరుపు దాడి చేసింది. ఆదివారం పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు నిర్వహించిన మెరుపు దాడిలో వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నా 7 మంది ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అందులో ముగ్గురు విటులు, నలుగురు మహిళలు ఉన్నారు. వారి నుంచి 7 మొబైల్ ఫోన్లు, రూ.4,870 నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన 7 నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్ లకు అప్పగించారు. అసాంఘిక కార్యకలాపాలు, మత్తు పదాలకు అక్రమ రవాణా జూదం చట్ట విరుద చర్యలపై కఠిన చర్యలు కోన సాగుతాయని, అనుమానాసపద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి అని సిపి కోరారు.

# మాసబ్ ట్యాంకు పరిధిలో న్యాయవ్యాధిపై దాడి పరిస్థితి విషమం

హైదరాబాద్/మే 24/(జన సంఘర్షణ)



హైదరాబాదులో న్యాయవాదిపై గుర్తు తెలియని వ్యక్తులు కారుతో ఢీ కొట్టి హత్య ప్రయత్నానికి యత్నించిన ఘటన శనివారం చోటు చేసుకుంది. మసబ్ ట్యాంక్ పరిధిలో న్యాయవాది మొయినుద్దీన్ తన ఇంటి ముందు ఉన్న కారు వద్దకు రాగానే వెనకాల నుంచి మరో కారుతో న్యాయవాదిని ఢీకొట్టడంతో ఆయన తీవ్ర గాయాలకు గురయ్యారు. స్థానికులు వెంటనే న్యాయవాదిని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన దృశ్యాలు సిసిటీవీ కెమెరాలు రికార్డు అయ్యాయి. సీసీ కెమెర ఆయన లాస్ట్ మరణించినట్లు పోలీసులు తెలిపారు.

## వాటర్ ట్యాంకర్ల ద్వారా త్రాగు నీరు సరఫరా చేసిన వెంకటేష్ గౌడ్

హైదరాబాద్, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, మే 24 (జన సంఘర్షణ):



ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఎల్లమ్మబండ ఎన్.టి.ఆర్ నగర్ కామన్ వద్ద మంజీరా వాటర్ పైప్ లైన్ పగిలి కేటీఆర్ నగర్ కాలనీకి గత రెండు మూడు రోజుల నుండి వాటర్ సప్లై రాకపోవడంతో కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ సమస్యను పరిశీలించి రాత్రి సమయంలో కూడా వాటర్ ట్యాంకర్లు ఇప్పించి త్రాగు నీరు అందించడం జరిగింది. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ, అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆదేశాలమేరకు త్రాగు నీటి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. కేటీఆర్ నగర్ కాలనీ కి వాటర్ ట్యాంకర్స్ అందించి త్రాగు నీటి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించడం జరిగిందని, పగిలిన పైప్ లైనలను ఆదివారం రోజు మరమ్మత్తు చేసి సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. త్రాగు నీటి సమస్యపై వెంటనే స్పందించిన యువనేత రామకృష్ణ గౌడ్ కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో షౌకత్ అలీ మున్నా, బాబాన్, గౌస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంను విజయవంతం చేయండి.

◆ **కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.**

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 24 (జన సంఘర్షణ):



కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంను విజయవంతం చేయాలని కూకట్ పల్లి నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు పార్టీ సభ్యత్వం చేపట్టేందుకు ప్రతి నియోజకవర్గం లో జరుగుతున్న కార్యకర్తల సమావేశలలో భాగంగా మే 25 సోమవారం రోజు ఉదయం 9 గంటలకు యన్. కె. యన్.ఆర్ గార్డెన్ లో జరుగు బి ఆర్ యస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఇంకా ఈ సమావేశానికి అతిథిలుగా ఎమ్మెల్సీ లు కె. నవీన్ కుమార్, సంబిపూర్ రాజులు మరియు పలువురు ప్రజా ప్రతినిధులు రాష్ట్ర నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు. కావున నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొనగలరని కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు.

## కూకట్ పల్లిలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంను విజయవంతం చేయండి

◆ **పిలుపునిచ్చిన బిఆర్ఎస్ పార్టీ కూకట్పల్లి కో-ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా.**

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 24 (జన సంఘర్షణ):



కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంను విజయ వంతం చేయాలని నియోజకవర్గ కో-ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌరవ కూకట్ పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో మే 25 సోమవారం రోజు ఉదయం 9 గంటలకు యన్. కె. యన్.ఆర్ గార్డెన్ లో జరుగుతున్న బి ఆర్ యస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యే సమావేశానికి అతిథిలుగా ఎమ్మెల్సీలు కె. నవీన్ కుమార్, సంబిపూర్ రాజులు, పలువురు ప్రజా ప్రతినిధులు రాష్ట్ర నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు. కావున నియోజకవర్గం కార్యకర్తలు,నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొనగలరని కూకట్‌పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కో -ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా కోరారు.

## గాంధీనగర్ డివిజన్ హిందూ సమ్మేళనానికి భారీగా హాజరైన హిందూ బంధువులు

హైదరాబాద్, మే 24 (జన సంఘర్షణ):

గాంధీనగర్ డివిజన్ లోని ఆంధ్రాకేఫ్ చౌరస్తా వద్ద,హిందూ సమ్మేళన నిర్వహన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ సమ్మేళనం గాంధీనగర్ డివిజన్ కార్యక్రమంలో హిందు బంధువులు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రతినిధులు, బిజెపి నాయకులు, యువకులు, మహిళలు భారీ యెత్తున పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా శ్రీ స్వామి శాంతానంద సరస్వతి, ప్రధాన వక్తలుగా సమాచార భారతి కోశాధికారి పులిగడ్డ రాఘవేంద్ర, అత్యధిక ప్రవచన కర్త కొముది వేదాంతం పాల్గొన్నారు. హిందువుల ఐక్యతను ప్రభావితం చేసి,వాడ వాడలా, గడప గడపకు హిందూ సంస్కృతి, సంప్రదాయాలు, మన భారత దేశం పట్ల గౌరవాభిమానం, ఏకాత్మత భావన, స్వధర్మం పట్ల అంకిత భావం, సేవాగుణం వంటి వాటిని వికసింపచేసేందుకు, హిందులందరి భాగసౌమ్యాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళన ఏర్పాటు చేయడమైనదని వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రామ్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, రామకృష్ణ శాస్త్రి, వెంకటరమణ, డా. చంద్రశేఖర్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, దామోదర్, వి యస్ టీ రాజు, పాల శ్రీనివాస్, ఎం.ఉమేష్, శ్రీనివాస్ రావు, ఆనంద్ రావు, అరుణ్ కుమార్, సాయి కుమార్, జ్ఞానేశ్వర్, నీరజ్, సంతోష్,




సంపత్ యాదవ్, సంయుక్త రాణి, సోమిషెట్టి శ్రీనివాస్, రాధాకృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై మహిళ డ్రెస్సును పైకి లేపిన సైకోగాడు దొరికాడు..

◆ **పోకిరికి పోలీస్ స్టైల్ ట్రీట్మెంట్!**

హైదరాబాద్‌ఆల్మాపూర్/మే24/(జన సంఘర్షణ)

హైదరాబాద్ శివారులోని ఆల్మాపూర్ టౌన్‌షిప్‌లో మహిళను వేధించిన ఘటనను నార్సింగి పోలీసులు వేగంగా స్పందించి ఛేదించారు. ఈ నెల 14న ఓ మహిళ తన చిన్నారిని ప్లే స్కూల్ నుండి తీసుకువస్తుండగా, నిందితుడు ఆమెను వెంబడించి అసభ్యంగా ప్రవర్తించాడు. బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలను, సాంకేతిక ఆధారాలను పరిశీలించి నిందితుడిని అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో మహిళల భద్రతపై ఆందోళన కలిగిస్తున్న తరుణంలో, నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక వేధింపుల ఉదంతాన్ని పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. ఆల్మాపూర్ టౌన్‌షిప్‌లో ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన నిందితుడిని సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు శ్రమించి పట్టుకున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ నెల 14వ తేదీన ఆల్మాపూర్ టౌన్‌షిప్‌లో నివసించే ఓ మహిళ తన చిన్నారిని ప్లే స్కూల్ నుంచి తీసుకుని కాలినడకన ఇంటికి వస్తోంది. ఆ సమయంలో ఒంటరిగా ఉన్న సదరు మహిళను ఓ వ్యక్తి వెంబడించడం ప్రారంభించాడు. అంతటితో ఆగకుండా ఆమె సమీపంలోకి వచ్చి అత్యంత అసభ్యంగా



ప్రవర్తించాడు. ఈ ఆకస్మిక పరిణామంతో తీవ్ర భయాందోళనకు గురైన బాధితురాలు ఏమాత్రం అధైర్యపడకుండా, నేరుగా నార్సింగి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని రాతపూర్వకంగా ఫిర్యాదు చేసింది. మహిళా భద్రతకు సంబంధించిన కేసు కావడంతో నార్సింగి పోలీసులు ఈ ఘటనపై తక్షణమే స్పందించారు. కేసు నమోదు చేసిన వెంటనే నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఘటన జరిగిన ఆల్మాపూర్ టౌన్‌షిప్ పరిసర ప్రాంతాల్లోని పలు సీసీటీవీ , కెమెరాల ఫుటేజీలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీటీవీ విజువల్స్, సాంకేతిక ఆధారాల , విశ్లేషణ సహాయంతో నిందితుడిని వడ్డే నాగరాజుగా గుర్తించారు. ఆ వెంటనే నిందితుడు ఉన్న ప్రాంతంపై దాడి చేసి అతనిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితుడు వడ్డే నాగరాజుకు గతంలో ఎలాంటి క్రిమినల్ రికార్డు లేదని తేలింది. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ..



నగరంలో, ముఖ్యంగా ఐటీ కారిడార్, శివారు ప్రాంతాలలో మహిళల భద్రత విషయంలో తాము ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని స్పష్టం చేశారు. మహిళల పట్ల అగౌరవంగా నడుచుకున్నా లేదా వేధింపులకు పాల్పడినా చట్టప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయని, నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని నార్సింగి పోలీసులు గట్టిగా హెచ్చరించారు.

## ఫేక్ ప్రచారాలకు లొంగేది లేదు

◆ **చట్టపరంగానే తేల్చుకుంటానన్న యూట్యూబర్ 'ఓకే సాయి'**

సింగరేణి మే 24 (జన సంఘర్షణ)

సోషల్ మీడియా వేదికగా తనపై జరుగుతున్న అసత్య ప్రచారాలపై సింగరేణి మండలం సూర్య తండాకు చెందిన ప్రముఖ యువ యూట్యూబర్ 'ఓకే సాయి' (భానోత్ సాయినాథ్) తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు కుట్రపూరితంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ తన వ్యక్తిగత ప్రతిష్టను, కుటుంబ గౌరవాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు. బ్లాక్‌మెయిలింగ్‌కు, సోషల్ మీడియా ట్రోలింగ్‌కు తాను ఎట్టిపరిస్థితుల్లోనూ లొంగిపోయే ప్రసక్తే లేదని, ఈ వ్యవహారాన్ని న్యాయస్థానాల ద్వారానే చట్టపరంగా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ కోర్సులు, ఈ-కామర్స్ వ్యాపారాలపై తాను అందిస్తున్న కంటెంట్‌ను ఉపయోగించుకున్న కొందరు, ఆ తర్వాత రిఫండ్ పేరిట బెదిరింపులకు దిగుతున్నారని సాయినాథ్ పేర్కొన్నారు. సివిల్ వివాదాలుగా పరిష్కరించుకోవాల్సిన అంశాలను కావాలనే క్రిమినల్ కేసులుగా మార్చేందుకు కొందరు తప్పుడు మార్గాల్లో ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పోలీస్ స్టేషన్ల పేరుతో బెదిరింపులకు గురిచేస్తూ మానసిక వేధింపులకు పాల్పడుతున్న వారిపై చట్టప్రకారమే ముందుకు వెళ్తానని ఆయన మీడియా ముఖంగా వెల్లడించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ కోర్సులు, ఇన్‌ఫ్లూయెన్సర్ మార్కెటింగ్ వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, వాటి చుట్టూ ఉన్న సేవా నియమ నిబంధనలపై స్పష్టత కరువైంది. వినియోగదారులకు, కంటెంట్ క్రియేటర్లకు మధ్య వచ్చే వాణిజ్యపరమైన విభేదాలను సామాజిక మాధ్యమాల్లో రచ్చ చేస్తూ, వ్యక్తిగత కక్ష సాధింపులకు వేదికగా మార్చుకోవడం ఆందోళనకరం. సైబర్ చట్టాలు, డిజిటల్ లావాదేవీలపై ఇరుపక్షాల్లో సరైన అవగాహన లేకపోవడం వల్లే ఇలాంటి వివాదాలు పోలీస్ స్టేషన్ల వరకు వెళు న్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. గిరిజన నిరుపేద విద్యార్థి స్థాయి నుంచి స్వయంకృషితో ఎదిగిన సాయినాథ్ ప్రస్థానం ఎందరికో ఆదర్శం. పదో







తరగతిలో 95 శాతం, ఇంటర్‌లో 90 శాతం మార్కులతో రాణించి, ఎంసెట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించినప్పటికీ, డిజిటల్ రంగంపై ఉన్న ఆసక్తితో ఆయన యూట్యూబ్ వైపు అడుగులు వేశారు. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో వ్యాపార అవకాశాలపై అవగాహన కల్పిస్తూ 4 లక్షల మంది ఫాలోవర్లను సంపాదించుకోవడమే కాకుండా, 2022లో హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక 'ఇన్‌ఫ్లూయెన్సర్ అవార్డు'ను కూడా అందుకున్నారు. ఇలాంటి తాత్కాలిక ఒడిదొడుకులు తన ఆశయాన్ని దెబ్బతీయలేవని, భవిష్యత్తులో యువతకు మరింత ఉపయోగపడే నాణ్యమైన కంటెంట్‌ను అందిస్తానని ఈ యువ యూట్యూబర్ ధీమా వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి మార్గాలు చూపడమే లక్ష్యంగా తన ప్రయాణం సాగుతుందని స్పష్టం చేశారు. ఏదేమైనా, ఈ డిజిటల్ వివాదానికి సోషల్ మీడియా ట్రోలింగ్‌తో కాకుండా చట్టబద్ధమైన వేదికలపైనే ముగింపు పలకడమే ఇరుపక్షాలకు శ్రేయస్కరం.

# బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు శుభకార్యాలకు హాజరై చిన్నారులకు ఆశీర్వాదం








బాన్సువాడ ప్రతినిధి/మే 24/(జన సంఘర్షణ)

బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు శుభకార్యాలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. రుద్రూర్ మండల కేంద్రంలోని శశిరేఖ గార్డెన్స్ లో రుద్రూర్ మండల నాయకులు తోట సంగయ్య మనవరాళ్లు తోట మనస్వీ, తోట సమన్వి ల నూతన వస్త్రధారణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ కళ్యాణ మండపం (రెడ్డి సంఘం) లో బాన్సువాడ వాస్తవ్యులు అల్లి సంగమేష్ కుమార్తె నామకరణ మహోత్సవానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ శుభకార్యాలలో పాల్గొన్న బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు.

# పోతంగల్ తిరుమలాపూర్ చెరువులో మట్టి మాఫియా

◆ **వెంచర్లకు, ఇటుక బట్టీలకు, రైస్ మిల్లులకు, తరలింపు**





పోతంగల్ ప్రతినిధి /మే 24/(జన సంఘర్షణ)

ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్న మట్టి మాఫియా, ఇసుక అక్రమ ఇసుకను కట్టడీ చేయడం, అలాగే మొరంకు కట్టడి, ఇసుక మొరం వదిలేసి మట్టిపై అక్రమంగా తరలించడం అధికారులు నిలపెట్టాలని ముఖ్యంగా పోలీస్ సిబ్బంది వీలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సాగునీటి వనరులపై కొంతమంది మట్టి మాఫియా చెలరేగిపోతుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చెరువులు, కుంటాలపై మట్టి మాఫియా పడి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్ట రాజ్యాంగ మట్టి త్రవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. వీటిని అడ్డుకట్ట వేయవలసిన రెవెన్యూ శాఖ, ఇరిగేషన్ శాఖ కాసులకు కక్కుర్తి పడుతున్నారు. ఫలితం చెరువులన్నీ ఇష్ట రాజ్యాంగ త్రవ్వకాలు సాగుతున్నాయి. ముఖ్యంగా నిజామాబాద్ జిల్లా పోతంగల్ తిరుమలాపూర్ పట్టణంలోని చెరువులు సుందరీ కరణ చేయాలంటూ, చెరువు రాత్రి పగలు తేడా లేకుండా నాలుగు జెసిబి లతో 30 టిప్పర్లతో అక్రమ మట్టి మఫియా రవాణా పోతంగల్ తహసిల్దార్ కు ఫోన్ చేసి ఎవరిని అడుగుతే ఫోన్ లేపడం లేదు. ఇరిగేషన్ శాఖ ఏఈ ఫోన్ చేస్తే మేము ఇలాంటి అనుమతి ఇవ్వలేదు నాలుగు రోజుల నుంచి అనుమతి ఉన్నాయని ఇష్టమొచ్చినట్టు తోడేస్తున్నారు. ఇక్కడ కొందరు ట్రిప్పుకు వంద రూపాయలు తీసుకుంటున్నారని ప్రజలు విమర్శలు వస్తున్నాయి. అక్కడ వెల్లిన రిపోర్టర్ పై కొందరు మట్టి మపియ్యదారులు బెదిరించడం ఇష్టమొచ్చినట్టు మాట్లాడడం వారికి హద్దు అదుపు లేకుండా ఇష్టం వచ్చినట్టు మట్టితో కాదు జరుగుతున్నాయి . ఇప్పటికైనా సంబంధించిన అధికారులు పోలీస్ సిబ్బంది ఇరిగేషన్ శాఖ ఈ మట్టితో తోవు కాలపై దృష్టి పెట్టాలని కోరుతున్నాం. లేనియెడల చెరువులో టెండర్లు వేసి మట్టి తవ్వకాలు వేలంపాటలు కొనసాగించాలని గ్రామస్తులు ప్రజలు పేర్కొన్నారు.

# 5 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

◆ **రానున్న రోజుల్లో అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా ముందస్తు ప్రణాళికతో కొనుగోలు పూర్తి చేయాలి**










కామారెడ్డి /మే24/(జన సంఘర్షణ)

జిల్లాలోని వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలతో పంటలు తడవకుండా కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పలువురు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్, ఈ నెల 25 నుంచి నిర్వహించనున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక మహిళా సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించాలని సూచించారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్‌డేషన్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారాల్లో కూడా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనిస్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మధ్యవర్తులు, మిల్లర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు. ఈ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయడంతో పాటు రూ.45 వేల కోట్లకు పైగా చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. వ్యవసాయ క్షేత్రాల్లో పంటల అవశేషాలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు నేల సారవంతత దెబ్బతింటుందని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్‌లో భాగంగా ఈ నెల 25 నుంచి 30 వరకు నిర్వహించే మహిళా సంక్షేమ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

**సోమవారం నుండి మహిళా సాధికారిత కార్యక్రమాలు ప్రారంభం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా రేపటి నుండి మే 25 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా మహిళా సాధికారిత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రతా అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వివిధ శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో మహిళల భద్రతపై అవగాహన, పోషణ కార్యక్రమాలు, అంగన్‌వాడీ సేవల బలోపేతం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, బాల్య వివాహాల నివారణ, మహిళల ఆరోగ్య పరీక్షలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాలు, మండలాలు, పట్టణ స్థాయిలో అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఎన్‌వీ గిరి ఇంచార్జి, పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, దామోదర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలల్లో చేరొద్దు: ఎంఈవో నాగయ్య.




బోధన్/మే 24/(జన సంఘర్షణ)

బోధన్ మండలంలో ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించవద్దని మండల విద్యాధికారి (ఎంఈవో) నాగయ్య తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ అనుమతి, గుర్తింపు ఉన్న పాఠశాలల్లోనే ప్రవేశాలు కల్పించాలని సూచించారు. బోధన్ మండలం సరస్వతి నగర్‌లో ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభించనున్న "ఇంటర్నేషనల్ గ్లోబల్ స్కూల్"కు ఇప్పటివరకు ప్రభుత్వ అనుమతి లేదా గుర్తింపు లభించలేదని స్పష్టం చేశారు. అలాగే "ఆచార్య విద్యాలయ" పాఠశాలకు 2026-27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ అనుమతి లేదని తెలిపారు.ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల జాబితాను బోధన్ మండల విద్యా వనరుల కేంద్రం నోటీస్ బోర్డులో ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు సంబంధిత వివరాలు పరిశీలించిన తర్వాతే పిల్లలను చేర్పించాలని కోరారు.

## రేపు భద్రాద్రి కలెక్టరేట్లో ప్రజావాణి



కొత్తగూడెం మే 24 (జన సంఘర్షణ)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ప్రజలు తమ సమస్య లపై ఉదయం 10.30 గంటల నుంచి లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించవచ్చన్నారు. కలెక్టరేట్తో పాటు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలోనూ ప్రజావాణి యథావిధిగా జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రియుడి మోజులో భర్త హత్య.. జేసీబీతో గుంత తవ్వి పూడ్చిన భార్య



సంగారెడ్డి జిల్లా/మే 24/(జన సంఘర్షణ)

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో చోటుచేసుకున్న ఓ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పవిత్రమైన దాంపత్య బంధాన్ని మరిచి వివాహేతర సంబంధానికి బానిసైన ఓ మహిళ, చివరకు ప్రియుడితో కలిసి భర్తనే అడ్డుతొలగించుకోవడం విషాదానికి దారితీసింది. ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారడం హృదయ విదారకంగా మారింది.నారాయణఖేడ్ మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన ముత్యంరెడ్డి, కల్పన దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కల్పన స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తోంది. ఈ క్రమంలో ఆమెకు చింటూ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి, అది క్రమంగా వివాహేతర సంబంధంగా మారినట్లు సమాచారం. భార్య ప్రవర్తనలో మార్పును గమనించిన ముత్యంరెడ్డి పలుమార్లు ఆమెను హెచ్చరించినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. కుటుంబాన్ని కాపాడుకోవాలని సూచించినా కల్పనలో మార్పు రాలేదని తెలుస్తోంది. ప్రియుడితో కలిసి జీవించాలనే ఉద్దేశంతో భర్తను అడ్డుగా భావించిన కల్పన, అతడిని హత్య చేయాలని పక్కా ప్రణాళిక రచించినట్లు పోలీసులు వెల్లడించారు. తొమ్మిది రోజుల క్రితం కల్పన తన ప్రియుడు చింటూతో కలిసి ముత్యంరెడ్డిని మనూర్ మండలం ఎల్గోయి గ్రామ శివారుకు తీసుకెళ్లింది. అక్కడ అతడిని హత్య చేసి, ఆధారాలు బయటపడకుండా ఉండేందుకు జేసీబీ సహాయంతో గుంత తవ్వి మృతదేహాన్ని పూడ్చిపెట్టినట్లు విచారణలో బయటపడింది. అనంతరం భర్త కనిపించడం లేదంటూ కల్పనే పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. అయితే ఆమె ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, ప్రశ్నలకు తడబడిన కల్పన చివరకు నేరాన్ని ఒప్పుకున్నట్లు సమాచారం. దీంతో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ కేసులో కల్పనతో పాటు ఆమె ప్రియుడు చింటూను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు. వివాహేతర సంబంధం కారణంగా ఒక కుటుంబం ఛిద్రమైపోగా, ఇద్దరు చిన్నారులు తండ్రిని కోల్పోయి.. తల్లి జైలుకు వెళ్లడంతో అనాథలుగా మారడం స్థానిక ప్రజలను తీవ్రంగా కలచివేస్తోంది.

## సాయుధ పోరాటంలో గిరిప్రసాద్ పాత్ర కీలకం: సీపీఐ



ఇల్లందు మే 24 (జన సంఘర్షణ)

సీపీఐ మాజీ నేత కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతి సభ ఆదివారం ఇల్లెందు విట్టల్రావు భవన్లో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కే.సారయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గిరిప్రసాద్ కమ్యూనిస్టు ఉద్యమ బలో పేతానికి, తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికి కీలకపాత్ర పోషించారని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలోనూ ఆయన పోరాటం మరువలేనిదన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
సోమవారం
25 మే 2026

## తెలంగాణలో మారుతున్న వాతావరణం.. మూడు రోజుల పాటు వర్షాలు, ఈదురుగాలులు..

హైదరాబాద్ కర్ణాటక బీదర్/మే24/( జన సంఘర్షణ)

తెలంగాణ రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు క్రమంగా మారుతున్నాయి. ఒకవైపు ఎండలు కొనసాగుతుండగా.. మరోవైపు నైరుతి రుతుపవనాలు చురుకుగా ముందుకు సాగుతున్నాయి.

దీంతో రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు, ఉరుములు, ఈదురుగాలులు నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. నైరుతి రుతుపవనాలు ఆగ్నేయ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, కొమరిన్ ప్రాంతం, నైరుతి.. ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్రంలోని మిగిలిన ప్రాంతాలు, తూర్పు-మధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాల వైపు మరింత ముందుకు సాగే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి.ఇక మరోవైపు దక్షిణ బీహార్ పరిసర ప్రాంతాల నుంచి జార్ఖండ్, ఒడిశా మీదుగా ఉత్తర కోస్తా ఆంధ్ర తీరం వరకు ఉత్తర-దక్షిణ ద్రోణి కొనసాగుతోంది. ఇది సగటు సముద్ర మట్టానికి సుమారు 1.5 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో తెలంగాణలో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు.

**మూడు రోజుల వాతావరణ సూచన**

ఆదివారం, సోమవారం, మంగళవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా సాయంత్రం మరియు రాత్రి వేళల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపింది. అదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. వర్షాల ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా ఉష్ణోగ్రతలు తగ్గినా.. రాష్ట్రవ్యాప్తంగా గరిష్ట ఉష్ణోగ్రతలు మాత్రం ఇంచుమించు ప్రస్తుత స్థాయిలోనే కొనసాగే అవకాశముందని పేర్కొంది.

**కొన్ని జిల్లాలకు వడగాల్పుల హెచ్చరిక**

వర్షాల సూచనలు ఉన్నప్పటికీ.. రాష్ట్రంలోని కొన్ని ఉత్తర, తూర్పు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మధ్యాహ్నం



సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉరుములు, మెరుపుల సమయంలో ప్రజలు చెట్ల కింద నిలబడకూడదు. ఈదురుగాలుల సమయంలో అవసరం లేకపోతే బయటకు వెళ్లకుండా ఉండాలి. మధ్యాహ్నం వేళల్లో అధిక ఎండలో ఎక్కువసేపు తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తగినంత నీరు తాగుతూ శరీరాన్ని చల్లగా ఉంచుకోవాలి. రాబోయే రోజుల్లో నైరుతి రుతుపవనాల పురోగతితో తెలంగాణలో వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు భావిస్తున్నారు.

## కెసిఆర్ మోసం చేశాడు.. మేం న్యాయం చేస్తాం..

- పాలమూరు ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి చేస్తాం..
- ఎమ్మెల్యే శంకర్ కృషితోనే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు నిధులు..
- భూసేకరణ వెంటనే మొదలవుతుంది..
- గత ప్రభుత్వం పూర్తిగా ద్రోహం చేసింది..
- రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ వాకిటి శ్రీహరి..
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం

షాద్ నగర్/మే24/(జన సంఘర్షణ)

పాలమూరు ప్రాజెక్టు పేరు చెప్పి రెండుసార్లు ఘనవిజయం సాధించి తరువాత మాట తప్పి కెసిఆర్ పాలమూరు ప్రజలకు ద్రోహం చేశాడు.. కానీ పాలమూరు బిడ్డగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరుకు న్యాయం చేస్తాడు.. పాలమూరు ప్రాజెక్టును వెంటనే పూర్తి చేస్తాం.. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కలను సాకారం చేస్తాం.. అని రాష్ట్ర క్రీడలు, పాడి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయకపోతే ఏ నాయకుడైనా జీవితంలో ఏదో ఒకటి కోల్పోయినట్లే అని స్పష్టం చేశారు. కెసిఆర్ కు అడ్రస్ లేకపోయినా పాలమూరు జిల్లాలో ప్రాజెక్టు పూర్తి చేస్తాడని నమ్మి గెలిపించారని, కానీ కేవలం తమ అవినీతి కోసం ఈ ప్రాజెక్టును వాడుతున్నారని ఆరోపించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 21 స్టేజీలు నీళ్లు దిగుమతి చేసుకుంటామంటూ కేవలం 18 స్టేజీలకు పరిమితం చేశారని, 58 వేల కోట్లు మంజూరు అయితే కేవలం 28 వేల కోట్లు మాత్రమే ఈ ప్రాజెక్టు కోసం ఖర్చు చేశారని విమర్శించారు. ప్రజా సంక్షేమం విషయంలో ఎవరు తప్పు చేసినా ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజలపై ఉంటుందని, చివరికి తాము తప్పు చేసిన ప్రశ్నించాలని గుర్తు చేశారు. పాలమూరు ప్రాజెక్టు



విషయంలో శంకర్ తో కలిసి సీఎంను కలవడం, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని కలవడం, అనుకున్నది సాధించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. బోర్లు వేసిన చుక్క నీరు రాని స్థితిలో ఉన్న పాలమూరుకు ప్రాజెక్టు అవసరం ఎంతగానో ఉందని అన్నారు. ప్రస్తుతం రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలలో కలెక్టరేట్లలో సమావేశాల అనంతరం చర్చించి ప్రాజెక్టు విషయంలో ముందడుగు వేస్తామని స్పష్టం చేశారు. భూసేకరణ నిర్వహించి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేస్తామని అన్నారు. ఈ విషయంలో వీర్లపల్లి శంకర్ పట్టుదలతో ఉన్నాడని, సీఎం కూడా దీనిని వదిలిపెట్టడని ఆయన స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతి లేకుండా, భూసేకరణ లేకుండా ఇష్టారాజ్యంగా పనులు చేపట్టి నిధులు దుర్వినియోగం చేశారని గత ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు.కాళేశ్వరం కోట్లు ఖర్చుపెట్టిన గత ప్రభుత్వం పాలమూరును ఎందుకు విస్మరించిందో యువత ప్రశ్నించి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.

**జనగణనతో కొత్త వెలుగు..**

జనగణన, కులగణన కార్యక్రమాల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ప్రజల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంటే పింకు మీడియా తమపై దుష్ప్రచారాలు చేస్తుందని, ఇలాంటివి నమ్మవద్దని శిక్షించారు. గతంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగిందని, ఈవిడత ప్రతి నియోజకవర్గానికి మరో రెండు వేల ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అందమోహన్, చెంది తిరుపతి రెడ్డి, పి.రఘు, కృష్ణారెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## బీజేపీ ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా కుంజా సంతోష్

- భద్రాచలం ఏజెన్సీకి దక్కిన గౌరవం: బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుంజా సంతోష్
- స్వర్గీయ కుంజా సత్యవతి వారసత్వం.. ప్రజల్లో నూతన కదలిక తెస్తున్న యువ నాయకుడు
- 9 ఏళ్ల నిబద్ధతకు దక్కిన ఉన్నత పదవి: సామాన్య కార్యకర్త నుండి రాష్ట్ర స్థాయి పగ్గాల దాకా
- లక్ష్యం '5 పంచాయతీల పునఃవిలీనం.. గుత్తికోయలకు ఎస్టీ హోదా': కుంజా సంతోష్ భవిష్యత్ కార్యాచరణ

భద్రాచలం మే 24 (జన సంఘర్షణ)

**ఏజెన్సీ రాజకీయాల్లో నూతన అధ్యాయం**



భద్రాద్రి ఏజెన్సీ రాజకీయాల్లో సరికొత్త చారిత్రక పరిణామం చోటుచేసుకుంది. మారుమూల గిరిజన ప్రాంతాల సమస్యలపై నిరంతరం గళమెత్తే భద్రాచలం ప్రాంతానికి చెందిన యువ కిశోరం, నిబద్ధత కలిగిన నాయకుడు కుంజా సంతోష్ గారిని 'బీజేపీ ఎస్టీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి'గా నియమిస్తూ పార్టీ అధిష్ఠానం సంచలన నిర్ణయం తీసుకుంది. ఒక సాధారణ కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర స్థాయి ఉన్నత పగ్గాలు చేపట్టే వరకు సాగిన ఆయన రాజకీయ ప్రస్థానం యువతలో నూతన ఉత్సాహాన్ని నింపింది.

**తొమ్మిదేళ్ల నిబద్ధతకు దక్కిన ఉన్నత పదవి**

రాజకీయాల్లోకి వారసత్వంతో అడుగుపెట్టినప్పటికీ, కుంజా సంతోష్ క్షేత్రస్థాయిలో కష్టపడి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీని నమ్ముకుని, ప్రతి నిరసనలోనూ, ప్రజా పోరాటంలోనూ ముందు వరుసలో నిలిచారు. 2017లో సాధారణ కార్యకర్తగా ప్రయాణం ప్రారంభించి, జిల్లా యువమోర్చా కార్యదర్శిగా, మీడియా ఇంచార్జీగా, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి, నేడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాను దక్కించుకున్నారు.

**ఐదు పంచాయతీల పునఃవిలీనమే ప్రధాన లక్ష్యం**

ఈ ప్రతిష్టాత్మక పదవిని ఒక అధికార హోదాగా కాకుండా, ఒక చారిత్రక సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్లు కుంజా సంతోష్ స్పష్టం చేశారు. ముఖ్యంగా భౌగోళిక, పరిపాలనా సౌలభ్యాల దృష్ట్యా గతంలో ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన 5 గ్రామ పంచాయతీలను తిరిగి భద్రాచలం నియోజకవర్గంలోనే పునఃవిలీనం చేయడం తన ప్రధాన భవిష్యత్తు కార్యాచరణ అని ఆయన ప్రకటించారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో చట్టపరమైన పోరాటాలు చేస్తానని హామీ ఇచ్చారు.

**'గుత్తికోయ' తెగ సంక్షేమంపై ప్రత్యేక దృష్టి**

ఏజెన్సీ అటవీ ప్రాంతాల్లో కనీస మౌలిక వసతులకు నోచుకోకుండా, దశాబ్దాలుగా వెనుకబాటుతనానికి గురవుతున్న 'గుత్తికోయ' గిరిజనుల ఆవేదనను సంతోష్ రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో బలంగా వినిపించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గుత్తికోయలకు 'ఎస్టీ హోదా' కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతూ, వారి సమగ్ర అభివృద్ధి మరియు హక్కుల సాధన కోసం న్యాయం జరిగేలా శ్రమిస్తానని ఆయన ఎంతో ఆత్మవిశ్వాసంతో వెల్లడించారు.

**సామాజిక, ఆధ్యాత్మిక కోణంలో అగ్రపీఠం**

కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కుంజా సంతోష్ చురుకైన పాత్ర పోషిస్తున్నారు. నియోజకవర్గంలోని గిరిజన, గిరిజనేతర వర్గాల కష్టాల్లో పాలుపంచుకుంటూ, ప్రజల "తలలో నాలుకలా" మారిపోయారు. ప్రజల్లో నూతన కదలిక తీసుకురావడంలోనూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై క్షేత్రస్థాయిలో పోరాడటంలోనూ ఆయన తనదైన శైలిని ప్రదర్శిస్తున్నారు.

**గిరిజన పక్షపాతిగా నిరూపించుకున్న బీజేపీ**

మారుమూల ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఒక నిబద్ధత గల



యువ గిరిజన నాయకుడికి రాష్ట్ర స్థాయి అత్యున్నత పగ్గాలు అప్పగించడం ద్వారా.. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ గిరిజన పక్షపాతి అని, కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తుందని మరోసారి నిరూపితమైందని రాజకీయ వర్గాలు కొనియాడుతున్నాయి. తనకు ఈ అద్భుతమైన అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర మరియు కేంద్ర పెద్దలకు సంతోష్ గారు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు.

**బీజేపీ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆకర్షణ**

సంతోష్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినూత్న సామాజిక సేవా కార్యక్రమాల వల్ల భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు, యువత భారతీయ జనతా పార్టీ పట్ల విపరీతంగా ఆకర్షితులవుతున్నారు. గిరిజన తండాల్లో, గూడాల్లో బీజేపీ జెండా రెపరెపలాడేలా నిరంతరం శ్రమిస్తూ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గిరిజన సోదరుల దరికి చేర్చడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు.

**నియోజకవర్గ వ్యాప్తంగా ఘన సంబరాలు**

కుంజా సంతోష్ నూతన నియామకం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక గిరిజన సంఘాల నాయకులు, బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు, మరియు అభిమానులు ఆయనకు పెద్ద ఎత్తున అభినందనలు తెలుపుతూ నియోజకవర్గంలోని ప్రతి కూడలిలో సంబరాలు జరుపుకుంటున్నారు. ఈ కొత్త చరిత్ర భద్రాచలం ఏజెన్సీ అభివృద్ధికి ఒక సరికొత్త బాట వేస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కానిస్టేబుల్ అనుమానాస్పద మృతి

నిజామబాద్/మే 24/(జన సంఘర్షణ)



నిజామబాద్ రూరల్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కందగట్ల వెంకటేష్ వయసు ( 52) చంద్రశేఖర్ కాలనీలోని గల దానివాసంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఆయన ఇంటి నుంచి దుర్వాసన రావడంతో కింద పోర్షన్ లో ఉండేవారు కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకి సమాచారం ఇచ్చారు. వారు వచ్చి చూడగానే బెడ్ రూమ్ లో వెంకటేష్ మృతిదేహం కుళ్లిపోయినట్లు గుర్తించారు. కుటుంబం సభ్యులు హైద్రాబాద్ లో ఉండగా ఇక్కడ ఒంటరిగా ఉంటున్నారు.

## ఎడపల్లి: బైక్ స్కిడ్.. బ్యాంక్ ఉద్యోగి మృతి

జాన్కంపేట్/మే 24/(జన సంఘర్షణ)



జాన్కంపేట్ శివారులో జరిగిన రోడ్డు ఎన్‌జెడ్‌బీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఉద్యోగి షట్టే రాజు వయసు (23) ధర్మారణం చెందారు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలానికి చెందిన, రాజు నవీపేట్‌లో నివసిస్తున్న బ్యాంకు లోని పని చేస్తున్నారు. విధి నిర్వహణ ముగించుకొని బైక్ పై ఇంటికి వెళుతుండగా జాన్కంపేట్ సమీపంలో బైక్ అదుపు తప్పి స్కిడ్ అయినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయామై రాజు అక్కడికక్కడే మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు.

## 1138 పాఠశాలల లైబ్రరీల నిర్ణయంపై సర్వత్రా ప్రశంసల జల్లు

- ప్రతి పాఠశాలలో ఒక గ్రంథాలయం: చైర్మన్ డా. రియాజ్ అహ్మద్ కృత నిశ్చయానికి జిల్లా శ్రేణుల హర్షం
- జ్ఞాన సంపదను పంచే అక్షర యోధుడు: రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ బర్త్‌డే సంబరాలు
- ఆయన జన్మదినాన్ని ఇక్కడ జరుపుకోవడం మా అదృష్టం: జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు
- ఈ-గ్రంథాలయాల విస్తరణే లక్ష్యం: విద్యా రంగంలో డిజిటల్ బాటలు వేస్తున్న డా. రియాజ్ అహ్మద్



కొత్తగూడెం మే 24 (జన సంఘర్షణ)

**విద్యారంగంలో అక్షర విప్లవానికి నాంది**

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు మరింత జ్ఞాన సంపదను, పుస్తకాలను చేరువ చేసేందుకు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ అహ్మద్ ఒక గొప్ప అక్షర విప్లవానికి శ్రీకారం చుట్టారు. ప్రతి విద్యార్థికి చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవాటు కావాలనే ఉన్నత ఆశయంతో, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కృత నిశ్చయంతో ముందడుగు వేస్తున్నారు.

**1138 పాఠశాలల్లో నూతన గ్రంథాలయాలు**

ఈ విద్యాసంబంధిత సంస్కరణల్లో భాగంగా ప్రాథమిక దశలో రాష్ట్రవ్యాప్తంగా 1138 పాఠశాలల్లో నూతనంగా గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని డాక్టర్ రియాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. కేవలం సంప్రదాయ పుస్తకాలకే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతికతను జోడించి ఈ-గ్రంథాలయాలను (డిజిటల్ లైబ్రరీలను) విస్తృతంగా అభివృద్ధి చేయడం ద్వారా విద్యార్థులకు గ్లోబల్ నాలెడ్జ్ అందించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

**భద్రాద్రి కొత్తగూడెంలో ఘనంగా జన్మదిన వేడుకలు**

గ్రంథాలయాల ఆధునికీకరణ కోసం నిరంతరం శ్రమిస్తున్న రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ అహ్మద్ జన్మదిన వేడుకలను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

**చైర్మన్ సేవలను కొనియాడిన పసుపులేటి వీరబాబు**

ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబుమాట్లాడుతూ.. విద్యావ్యాప్తికి, గ్రంథాలయాల అభ్యున్నతికి నిత్యం పాటుపడుతున్న ఒక గొప్ప ఆశయవాది, విద్యావేత్త అయిన డాక్టర్ రియాజ్ అహ్మద్ గారి జన్మదినాన్ని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరుపుకోవటం తమకెంతో సంతోషాన్ని, అదృష్టాన్ని ఇచ్చిందని కొనియాడారు. వారి నాయకత్వంలో గ్రంథాలయాలు సరికొత్త రూపు సంతరించుకుంటున్నాయని ప్రశంసించారు.

**విద్యార్థులు, పాఠకుల సమక్షంలో కేక్ కటింగ్**

ఈ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులు, రెగ్యులర్ పాఠకుల సమక్షంలో కేక్ కట్ చేసి చైర్మన్‌కి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుక గ్రంథాలయ ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చింది. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, విద్యార్థులు చైర్మన్ సుదీర్ఘ ఆయురారోగ్యాలను ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

**తరలివచ్చిన గ్రంథాలయ సిబ్బంది, ప్రముఖులు**

ఈ అక్షర మహోత్సవంలో జిల్లా కేంద్ర గ్రంథ పాలకురాలు జి. మణిమృదుల, రిటైర్డ్ గ్రంథ పాలకులు కోటేశ్వరరావు గారు, గ్రంథాలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో పాఠకులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1138 పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు చైర్మన్ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యాభిమానులు హర్షిస్తూ, వారికి పత్రికా ముఖంగా ప్రత్యేక కృతజ్ఞతలు అందజేశారు.

# ఖరీఫ్ కు ముందే ఎరువుల దందా? రైతులపై అదనపు భారం

- పాత స్టాక్కు కొత్త ధరలు.. కాంప్లెక్స్, డీఏపీపై అక్రమ వసూళ్ల ఆరోపణలు
- ఎరువులతో పాటు పురుగుమందులు, ఇతర బస్తాలు కొనాలంటూ ఒత్తిడి
- వ్యవసాయ శాఖ తనిఖీలు లేకపోవడంపై రైతుల ఆగ్రహం



**దౌల్తాబాద్ మే 24**

ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాక ముందే దౌల్తాబాద్ మండలంలో ఎరువుల విక్రయాలపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొన్ని కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెంచిన నేపథ్యంలో, తమ వద్ద ఉన్న పాత స్టాక్ను కూడా కొత్త ధరల పేరుతో అధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇదే సమయంలో కొన్ని చోట్ల డీఏపీ ఎరువులను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్ముతున్నారని చెబుతున్నారు.రాబోయే ఖరీఫ్ సాగు కోసం రైతులు ఇప్పటికే భూమి దుక్కి పనులు ప్రారంభించగా, విత్తనాలతో పాటు కాంప్లెక్స్ ఎరువులు కొనుగోలు చేస్తున్నారు. ఈ అవసరాన్ని అవకాశంగా మార్చుకుని కొందరు వ్యాపారులు ఎరువుల ధరలను తమ ఇష్టానుసారం పెంచుతున్నారని రైతులు వాపోతున్నారు. రైతుల కథనం ప్రకారం, గతంలో రూ.1400కు లభించిన 20-20-0-13 50 కిలోల కాంప్లెక్స్ ఎరువు బస్తాను ప్రస్తుతం రూ.1500 నుంచి రూ.1580 వరకు విక్రయిస్తున్నారు. అయితే వ్యాపారుల వద్ద ఉన్న స్టాక్ పాత ధరలకే కొనుగోలు చేసినదేనని, అయినప్పటికీ కొత్త ధరల పేరుతో అదనపు భారం మోపుతున్నారని ఆరోపిస్తున్నారు. అదేవిధంగా, ప్రభుత్వం డీఏపీ ధర పెంచలేదని రైతులు చెబుతున్నప్పటికీ, మార్కెట్లో కొరత ఉందనే కారణంతో రూ.1350 పరిధిలో ఉండాల్సిన బస్తాను రూ.1600 వరకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గరిష్ట విక్రయ ధర కంటే ఎక్కువ ధరకు విక్రయించకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోవడం లేదని రైతులు అంటున్నారు. ఇక ఎరువుల కొనుగోలుకు వెళ్లిన రైతులకు అవసరం లేని పురుగుమందులు, ఇతర వ్యవసాయ సామగ్రిని కూడా తప్పనిసరిగా కొనుగోలు చేయాలంటూ షరతులు పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. దీనిపై ప్రశ్నిస్తే “ఎరువులే లేవు.. వెళ్లిపోండి” అంటూ కొందరు వ్యాపారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితులపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టడం లేదని రైతులు విమర్శిస్తున్నారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువుల లభ్యత, ధరల నియంత్రణ, సరైన సలహాలు అందించాల్సిన అధికారులు స్పందించకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖరీఫ్ సీజన్ ముందు ఎరువుల విక్రయ కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి, ఎంఆర్పీకి మించి విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నర్వ మే 24**

మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ ఉన్నంత పాఠశాలలో 1995-96 బ్యాచ్ కు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు చదివిన పాఠశాల కు సహకారం అందిద్దాం నర్వ మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం లో చిన్నప్పట నుంచి చదివిన పాఠశాలకు కొంతైనా సహాయం చేద్దామని పూర్వ విద్యార్థులు ఆపూర్వంక కలిసి వారి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు 1995..96 సంవత్సరంకు సంబంధించిన పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరు ఒక వృత్తిలో స్థిరపడ్డారు వారి పాత జ్ఞాపకాలు మరియు ప్రస్తుతం చేపట్టే విధులు గురించి ఒకరికొకరు చర్చించుకున్నారు చిన్ననాటి నుండి చదువుకున్న పాఠశాలకు ఏదైనా కొద్దిగా తమవంతుగా సహాయం అందించి పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని అనుకున్నారు వివిధ వృత్తుల్లో స్థిరపడి సమయం లేకున్నా గడుపుతున్న సందర్భంలో అందరూ ఒకే చోట సమయం ఇచ్చి కలుసుకోవడం ఆనందంగా ఉందని పలువురు అంటున్నారు పూర్వ విద్యార్థులు ఏ వృత్తిలో ఉన్న ఎవ్వరికి.ఎ ఆపద ఉన్న అందరము కలిసికట్టుగా సహాయ సహకారాలు చేసుకుందామని చర్చించుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వ గురువులను సన్మానించారు అనంతరం ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని

## నేటి నుండి జీలుగ విత్తనాల పంపిణీ

**నర్వ మే 24**

మండల కేంద్రంలోని జీలుగా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి వ్యవసాయ మండల అధికారిని అఖిల రెడ్డి తెలియజేశారు భూముల్లో కర్బన శాతాన్ని పెంచి, నేల సారాన్ని మెరుగుపరచడానికి పచ్చిరొట్ట ఎరువుల పంటలు ఎంతో ఉపయోగకరము, ముఖ్యంగా జీలుగ పంటను పచ్చిరొట్ట ఎరువుగా సాగు చేయడం ద్వారా నేలలో నత్రజని స్థిరీకరణ జరిగి, భూమి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు రసాయన ఎరువుల వినియోగం గణనీయంగా తగ్గుతుంది.జీలుగ పంట వేగంగా పెరిగి అధిక పచ్చి జీవపదార్థాన్ని అందించడం వల్ల భూమిలో సేంద్రియ కర్బన శాతం పెరుగుతుంది. తద్వారా భూమి తేమ నిల్వ సామర్థ్యం మెరుగుపడి, తదుపరి పంటలకు అధిక దిగుబడులు సాధించేందుకు దోహదపడుతుంది.జీలుగ విత్తనాల పూర్తి ధర క్వింటాల్కు రూ.16,350 కాగా, ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై క్వింటాల్కు రూ.8,175 మాత్రమే రైతులకు అందజేయబడుతుంది.విత్తనాలు అగ్రోస్ నర్వ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. రైతులు తమ క్లస్టర్ పరిధిలోని ఏ ఈ ఓ లను సంప్రదించి పర్మిట్ తీసుకుని విత్తనాలను పొందగలరు.అధిక ప్రయోజనాలు కలిగిన పచ్చిరొట్ట ఎరువుల పంటలను రైతులు విస్తృతంగా సాగు చేసి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వ్యవసాయ శాఖ ద్వారా తెలియజేశారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## బ్రహ్మపురి కాలనీ అధ్యక్షుడిగా మాధ శంకర్ గౌడ్ ఎన్నిక

**వలిగొండ మే 24**



మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో పులి గుర్తు అభ్యర్థి మాద శంకర్ గౌడ్ కు 145 ఓట్లు వచ్చాయి. తన సమీప ప్రత్యర్థి చారికి 104 వచ్చాయి,41 ఓట్ల మెజారిటీతో చారి పై మాద శంకర్ గౌడ్ గెలుపొందారు. ఈ సందర్భంగా మాద శంకర్ గౌడ్ మాట్లాడుతూ బ్రహ్మపురి కాలనీ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన కాలనీవాసులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## సమతా సైనిక్ దళ్ శతాబ్ది మహాసభలను విజయవంతం చేయాలి

:- తెలంగాణ నుంచి భారీగా తరలిరావాలని డా.మార్షల్ దుర్గం నగేష్ పిలుపు

**రామగుండం,మే 24 :-**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక్ దళ్ శతాబ్ది మహాసభలను ఈ నెల 31న ముంబైలో ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం నుంచి సమతా సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రామ్ గణేష్ గడ్కరీ రంగాయతన్ థియేటర్లో ఈ మహాసభలు జరగనున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా అంబేద్కర్ వాదులు,సామాజిక ఉద్యమకారులు, సమతా సైనిక్ దళ్ నాయకులు,యువజన ప్రతినిధులు హాజరుకానున్నారని పేర్కొన్నారు.1926లో అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక్ దళ్ సామాజిక న్యాయం, సమానత్వం,స్వాభిమాన పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతోందని డా.నగేష్ తెలిపారు.రాజ్యాంగ పరిరక్షణ, అణగారిన వర్గాల హక్కుల సాధనలో సమతా సైనిక్ దళ్ కీలకపాత్ర పోషిస్తోందన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ విలువలపై దాడులు పెరుగుతున్నాయని,యువత అంబేద్కర్ ఆశయాల దిశగా సంఘటితంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. శతాబ్ది మహాసభల్లో సామాజిక న్యాయం, దళిత--బహుజన హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ,యువత పాత్ర వంటి అంశాలపై విస్తృత చర్చలు జరగనున్నాయని తెలిపారు.తెలంగాణలోని ప్రతి జిల్లా నుంచి ప్రత్యేక బృందాలతో సమతా సైనికులు మహాసభలకు హాజరుకావాలని ఆయన కోరారు.అంబేద్కర్ ఆశయాల సాధనకు ఐక్యపోరాటమే మార్గమని,శతాబ్ది మహాసభలు ఆ దిశగా కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని డా.మార్షల్ దుర్గం నగేష్ పేర్కొన్నారు.

## ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్, మే 24**

పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు & క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదివారం ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కరిగేను మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్రంలో ప్రభుత్వ పథకాల అమలు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న పలు జల కేటాయింపుల అంశంపై ఖర్గేతో మంత్రి వాకిటి శ్రీహరి చర్చించినట్లు సమాచారం. ఇటీవల కేరళలో ఘన విజయం సాధించి నందుకు ఖర్గేకి మంత్రి వాకిటి శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co